




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 24 జూలై 2025


## మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు తెచ్చింది

### : మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు తెచ్చింది

**- మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలి**

**- ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాల సభలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని,ఆర్థికాభివృద్ధి ని సాధించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం ఉమ్మడి పుల్కల్ మండలం లోని చౌటకూర్ మండలంలోని తాడ్ దాన్ పల్లి వద్దనున్న ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి, స్వయం సహాయక సంఘాల ద్వారా తోడ్పాటు అందిస్తుందని, మహిళా శక్తిని గుర్తించడమే లక్ష్యంగా ఈ విజయోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. మహిళ స్వయం సహాయక సంఘం ద్వారా రాష్టంలోనే మొట్టమొదటి పెట్రోల్ బంక్ సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. ఈ పెట్రోల్ బంక్ ద్వారా జిల్లా సమైఖ్య సంఘానికి నెలకు రూ.5 లక్షల వరకు ఆదాయం వస్తుందని, ఇందులో మహిళలు మాత్రమే పనిచేయడంతో కొన్ని కుటుంబాలకు జీవనాధారం అయ్యిందన్నారు.

మిగతా 4లో

## ఆడపిల్లలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు: జగదీష్ జిల్లా బీసీ సంక్షేమ అధికారి

### : కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా బీసీ సంక్షేమ అధికారి విచారణ

- విచారణ నివేదిక ఆధారంగా చర్యలు.
- నారాయణఖేడ్ బీసీ బాలికల కళాశాల వసతిగృహం వార్డెన్ కె. శార ద సస్పెన్షన్.
- వార్డెన్ కుమారుడు అరెస్ట్, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు.
- వసతి గృహంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఔట్సోర్సింగ్ సిబ్బంది విధుల నుండి తొలగింపు.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో , ఇతర విద్యాసంస్థలలో చదివే ఆడపిల్లలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్ హెచ్చరించారు. నారాయణఖేడ్ బిసి బాలికల కళాశాల వసతి గృహంలో వార్డెన్ కె.శారద, ఆమె కుమారుడు వసతి గృహంలోని విద్యార్థినులను వేధిస్తున్నట్లు వసతి గృహంలో ఉండే విద్యార్థినిలు నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం తో జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్ ను ఈ సంఘటనపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడంతో వారి ఆదేశాల మేరకు జిల్లా బీసీ సంక్షేమ అధికారి వసతి గృహం ను తనిఖీ చేసి విచారణ జరిపినట్లు తెలిపారు. విచారణ నివేదిక ఆధారంగా అక్కడ పనిచేస్తున్న వార్డెన్ కె శారద ను సస్పెన్షన్ చేయడంతో పాటు ఔట్సోర్సింగ్ సిబ్బంది ఇద్దరిని విధులనుండి తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడంతో వసతి గృహం సంక్షేమ అధికారిని సస్పెన్షన్ చేయడంతో పాటు ఔట్సోర్సింగ్ సిబ్బందిని ఇద్దరినీ తొలగించి సంక్షేమ అధికారి శారద కుమారుడు ని ఫోక్సో కేసులో అరెస్టు చేయడంతో పాటు ఎఫ్ఐఆర్ బుక్ చేసినట్లు బీసీ సంక్షేమ అధికారి జగదీష్ తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివే బాలికలను ఎవరైనా వేధిస్తే కఠినంగా శిక్షిస్తామన్నారు. బాలికలు ఎలాంటి సమస్యలు ఉన్న ధైర్యంగా ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. బాలికల భద్రత విషయంలో విశ్వాసంతో ఉండాలని ప్రభుత్వం దృష్టిలో మహిళ బాలికల సంరక్షణకు తొలి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.ఇలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృతం కాకుండా ఆయా సంక్షేమ వసతి గృహాల సంక్షేమ అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## చేర్యాల పట్టణంలో ఆకస్మికంగా పర్యటించిన

## : జిల్లా కలెక్టర్ హైమావతి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి




- వైద్య సిబ్బంది పని తీరుపై మండిపడిన కలెక్టర్ నిర్వహణ సరిగా లేకపోతే చర్యలు తప్పవు
- వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- రోగుల బాగోగులు తెలుసుకున్న కలెక్టర్
- వేడి చేసి చల్లార్చిన నీటినే తాగాలి

మిగతా 5లో




# త్వరలో పూర్తికానున్న ఇందిరమ్మ నమూనా ఇల్లు



వట్టుపల్లి, సూర్య మేజర్ న్యూస్: వట్టిపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం పక్కన నిర్మిస్తున్న, ఇందిరమ్మ నమూనా ఇల్లు ,నిర్మాణము అతి తొందర్లో ముగిస్తామని ఆందోల్ నియోజకవర్గం డి ఈఈ వి, మల్లేశం తెలియజేసినారు. నిర్మాణం ప్రారంభించి నెల అయినది. 20 రోజులలో పైకప్పు వేసి, విద్యుత్, కలర్ వేసి, సమస్తకు అప్పగిస్తామన్నారు. ఒక పేదవానికి ఐదు లక్షల రూపాయల లోపు ఖర్చుతో, ఒక బెడ్ రూమ్, వంటగది, బాత్రూం ,హాల్, పూర్తి చేయడం దేయం అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఇఇ,వి మల్లేశంతో పాటు ఎంపీఓ ఖాజానస్రుద్దీన్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై కంట్రోల్ రూమ్ : కమిషనర్ అశ్రిత్ కుమార్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పట్టణంలోని 1వ వార్డు లింగారెడ్డిపల్లి లో పారిశుద్ధ్య పనులను బుధవారం రోజున మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ పరిశీలించారు. రోడ్డుకు మురికి కాలువ లకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలు ,చీదు తొలగించాలని మరియు రోడ్డు పైన పేరుకుపోయి ఉన్నటువంటి ఇసుకను వెంటనే డ్రోజర్ సహాయంతో తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. పెద్దమ్మ గుడి వద్ద మురికి కాలువలో వర్షపు నీరు ఎలాంటి అంతరాయం లేకుండా వెళ్లేలా చూడాలన్నారు.వాతావరణ శాఖ వారు సిద్దిపేట జిల్లాకు రెడ్ అలర్ట్ ఇచ్చిన నేపథ్యంలో పట్టణంలో పర్యటిస్తూ వార్డు ఆఫీసర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. వాతావరణ శాఖ 3 రోజుల పాటు వర్షపాతం సూచనలు ఉన్నట్లుగా తెలియజేసినందున పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు వార్డు ఆఫీసర్లు ,ఫీల్డ్ అసిస్టెంట్లు తప్పనిసరిగా వార్డులలో పర్యటించాలని టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలను జారీ చేశారు.పట్టణంలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న సిబ్బందికి తప్పనిసరిగా హ్యాండ్ గ్లౌజ్, బూట్లు, రెయిన్ కోట్లను పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం కాబట్టి పిచ్చి గడ్డి ,చీదు మరియు ట్రాన్స్ఫార్మర్ల వద్ద పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న సమయంలో ఎలాంటి అపాయం కలగకుండా ఉంటుందన్నారు. కార్మికుల భద్రత మన బాధ్యత అని సూచించారు. వర్షాల దృష్ట్యా పట్టణ ప్రజల కొరకై మాన్సూన్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి మాన్సూన్ టీం 24 గంటలు ఆన్ డ్యూటీ లో ఉంటారని తెలిపారు. అంతేకాకుండా కంట్రోల్ రూమ్ సైతం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు .మున్సిపల్ సంబంధిత సమస్యలు ఉన్నట్లయితే 9505507248 కంట్రోల్ రూమ్ నెంబర్ కి కాల్ చేసి వివరాలు తెలపాలన్నారు. శిథిలావస్థకు చేరిన గృహాలు ఉన్నట్లయితే వెంటనే వారికి నోటీసులు జారీ చేసి ఇంటి నుండి ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతానికి తరలించాలని ఆదేశించారు.

## హైవే సర్వీస్ రోడ్డుపై ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారిన ఫంక్షన్ హాల్‌లు!

### - రాత్రి వేళల్లో రద్దీకి వాహనదారులు ఇబ్బంది - అధికారులు స్పందించాలంటూ ప్రజల డిమాండ్

కొండాపూర్ మేజర్ న్యూస్ : మల్కాపూర్ శివారులో జాతీయ రహదారి 65 పక్కనున్న సర్వీస్ రోడ్డుపై ఉన్న ఫంక్షన్ హాల్‌లలో జరుగుతున్న వివిధ ఫంక్షన్ల కారణంగా ట్రాఫిక్ సమస్యలు తీవ్రమవుతున్నాయి. ఫంక్షన్ హాల్ నిర్వహణ లోపంతో రాత్రి వేళల్లో ప్రత్యేకించి వాహనాలను సర్వీస్ రోడ్డుపైనే పార్క్ చేస్తుండటంతో సాధారణ ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం ఏర్పడుతోంది. ఫంక్షన్ హాల్ నిర్వాహకులు ట్రాఫిక్ నిబంధనలు పట్టించుకోకుండానే బాహ్య





పార్కింగ్ ఏర్పాటు చేయకపోవడం, హైవే రూట్‌ను ఆక్రమించడమే కాకుండా, వాహనదారుల గమ్యాన్ని విస్తృతంగా ప్రభావితం చేస్తోంది. గత కొన్ని రోజులుగా ఈ పరిస్థితి ముదురుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సాధారణ ప్రజల శ్రేయస్సు కోసం కఠిన చర్యలు తీసుకోవాలి.

పార్కింగ్ స్థలాలపై స్పష్టమైన నిబంధనలు లేకుండానే అనుమతి ఇచ్చిన ఫంక్షన్ హాల్‌లపై చర్యలు తీసుకోవాలని, ఇకనైనా ట్రాఫిక్ పోలీస్ శాఖ రంగంలోకి దిగాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. రూల్స్ పాటించని హాల్‌లకు జరిమానాలు విధించడంతో పాటు, భవిష్యత్తులో ఇటువంటి అనుమతులపై సమీక్ష జరపాలని సూచిస్తున్నారు.

## కొడకంచిలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



జిన్నారం మేజర్ న్యూస్:గ్రామ స్వరాజ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కొట్టు శిక్షణ కేంద్రాన్ని బుధవారం మండలంలోని కొడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ప్రేమావతి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల మహిళల ఉపాధి కల్పనకు కృషి చేస్తున్న గ్రామ స్వరాజ్య సంస్థ నిర్వాహకులను అభినందించారు. 50% శాతం సబ్సిడీపై మహిళలకు కుట్టు మిషన్లు అందించడమే కాకుండా నెల రోజులపాటు ఉచితంగా శిక్షణ ఇవ్వడం ఎంతో గొప్ప విషయం అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను కూడా అందజేస్తారన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంతాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా కుట్టు శిక్షణ కేంద్రం శిక్షణకురాలు సంధ్యారాణి హెచ్ఎంను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కేంద్రం శిక్షకురాలు సంధ్యారాణి, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాల సభ్యులను పరామర్శించిన కత్తి కార్తీక..

అక్బర్పేట్ /భూంపల్లి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చిన్న నిజాంపేట్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పరశు రాములు తండ్రి కోనాపురం ముత్తయ్య (60) ప్రమాదవశాత్తు కాలుకి గాయమై మరణించాడు. ఈ సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వారి కుటుంబ సభ్యుల్ని బుధవారం రోజున పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే చిట్టాపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ పోతనక అనేక రాజయ్య బావ మొనగారి యాదగిరి గుండెపోటుతో మరణించాడు. అలాగే చిట్టాపూర్ గ్రామానికి చెందిన నాందేడ్ నాగవ్వ అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ గ్రామ సర్పంచ్, మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ కైలాసం, దుబ్బరాజా గౌడ్,సెనగపల్లి దుర్గయ్య, చౌదరపల్లి మహంకాళి, కంకి మహేష్, కంకి పరశురాములు, మహేందర్ గౌడ్, మండలి యాదగిరి, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : యూరియా అక్రమ నిలువలు ఉన్నాయనే అనుమానంతో వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ వారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం రోజున మండల పరిధిలో ఉన్నటువంటి పలు ఫంక్షనింగ్ ఇండస్ట్రీస్ అయినటువంటి కనకదుర్గ ఫీడ్స్, చెప్యాల లో ఉన్న చందన ఇండస్ట్రీస్,డీసీఎంస్ చెప్యాల మరియు మిగతా ఫర్టిలైజర్ షాప్స్ ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఎక్కడైనా యూరియా అక్రమంగా నిలువలు ఉంచిన అక్రమంగా తరలించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మల్లేశం తో పాటు ఎస్సై సమత హెచ్చరించారు.తనిఖీలో కానిస్టేబుల్ శ్రీనివాస్ మరియు ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.

## జెడ్పీటీసి ఎంపీపీ ఎస్సీలకు అవకాశం కల్పించాలి

**- 20 సంవత్సరాల నుండి జెడ్పీటిసి అవకాశం ఎస్సీలకు రాలేదు**

**- 20 సంవత్సరాల నుండి ఎంపీపీ అవకాశం దక్కలేదు**

**- మండలం ఏర్పాటయ్యాక ఎస్సీ మహిళకు దక్కని అవకాశం**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రిజర్వేషన్లు ఏ విధంగా వస్తాయో అని ప్రధాన పార్టీల నాయకుల లో ఉత్కంఠ నెలకొంది జెడ్ పి టి సి ఎంపీపీ ఇప్పటివరకు ఎస్సీ రిజర్వేషన్ కానీ గ్రామాలలో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలని ప్రధాన పార్టీలకు చెందిన ఎస్సీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. 1994- 95 లో ఎస్సీ జనరల్ జెడ్పిటిసి అవకాశం వచ్చింది మళ్లీ ఇప్పటివరకు జెడ్పిటిసి అవకాశం రాలేదు 2001లో ఎంపీపీ ఎస్సీ జనరల్ అవకాశం రాగా ఇప్పటివరకు మళ్లీ అవకాశం రాలేదని కొండాపూర్ మండలం ఏర్పడ్డాక ఇప్పటివరకు ఎస్సీ మహిళకు జడ్పిటిసి గాని ఎంపీపీ కానీ అవకాశం దక్కలేదని ఈసారి కచ్చితంగా ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని అధికారులు ఎలాంటి వత్తిడీలకు తలగకుండా న్యాయబద్ధంగా ఎస్సీలకు అవకాశం కల్పించాలని మండలంలోని అన్ని ప్రధాన పార్టీల ఎస్సీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## దుబ్బాకలో ఈ నెల 26న మెగా హెల్త్ క్యాంప్



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో బుధవారం రోజున మెగా హెల్త్ క్యాంప్ పోస్టర్లను ఆవిష్కరించారు. అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తౌడ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈనెల 26 న ఆర్యవైశ్య భవన్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సభ్యులు అస్క స్వామి మాట్లాడుతూ ఉచిత మెగా హెల్త్ క్యాంపులో లో భాగంగా గుండె శాస్త్రం, ఎముకల విభాగం, నేత్ర వైద్యం, గైనకాలజీ, దంత వైద్యం, మెదడు నరాల శాస్త్రం, శిశు వైద్యం, మొదలైన క్యాంపులు కిమ్స్, లిటిల్ వన్, మొదలగు హైదరాబాద్ కార్పొరేట్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనికిగాను మిరుదొడ్డి మండల చుట్టూ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హెల్త్ క్యాంప్ లో దాదాపు పది రకాలైన వ్యాధులకు వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మెడిసిన్ అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గొట్టం భైరయ్య, పొడేటి మహేందర్, నక్క స్వామి, రంగనమైన మల్లేశం, ఉస్కె కనకయ్య, బెండం శ్రీకాంత్, ర్యాకం బాలమల్లు, ర్యాకం మల్లయ్య, పోడేటి రాజు, స్వామి,వెంకట్, అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## రాయికోడ్ మండల నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన మోముల చైతన్య కిరణ్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ జిల్లాలో పలువురు ఎస్సై లను బదిలీ చేస్తూ మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది,ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలానికి నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా మోముల చైతన్య కిరణ్ నియమితులయ్యారు,ఇక్కడ ఎస్సై గా పనిచేసిన ఎస్.నారాయణ ఝరాసంగం మండలానికి బదిలీపై వెళ్లడంతో పోస్టింగ్ కోసం వెయిటింగ్ లో ఉన్న మోముల చైతన్య కిరణ్ ఎస్సైగా రాయికోడ్ మండలానికి రావడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరాలను అరికట్టడం మరియు యువతకు డ్రగ్స్ పై అవగాహన కల్పించడం విద్యార్థి విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలియజేశారు.



## ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



మద్దూర్/మేజర్ న్యూస్: ప్రభుత్వాన్ని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

తప్పవని మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో రామకృష్ణ అన్నారు. బుధవారం మద్దూర్ రేబర్తి గ్రామాలలో ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణ డీలర్లు తప్పనిసరిగా నోటీస్ బోర్డులపై ధరల పట్టిక స్టాక్ వివరాలు నమోదు చేయాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. ఎవరైనా డీలర్లు యూరియా నిల్వలు కృత్రిమ చర్యలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకొని ఉన్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి వ్యతిరేక చర్యలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఈఓ రాజు, ఫర్టిలైజర్ డీలర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : ఈపాస్ మిషన్ ద్వారానే రైతులకు ఎరువులు అమ్మకాలు చేపట్టాలి అధిక ధరలకు నిక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి అన్నారు.కుకునూరుపల్లి మండలం కేంద్రంలో బుధవారం పలు ఫర్టిలైజర్ షాపుల్లోమండల వ్యవసాయ అధికారి గోవిందరాజు తోకలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈసందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి మాట్లాడుతూ ఈపాస్ మిషన్ లోని ఎరువుల నిల్వలు,భౌతిక నిల్వలు సమానంగా ఉన్నాయా లేవా అని పరిశీలించడం జరిగింది. కుకునూరుపల్లి మండల కేంద్రంలో పలు ఫర్టిలైజర్ షాపుల్లో 75 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయి.రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు.ఎవరైనా ఫర్టిలైజర్ యజమానులు అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని అన్నారు.నెలవారీగా యూరియా ను జిల్లాకు కేటాయింపులు ప్రకారం వస్తుందని అన్నారు.అలాగే మేదినిపూర్ గ్రామంలో డైరీ ఫారాన్ని పరిశీలించారు. యూరియాను వ్యవసాయ అవసరాలకు మాత్రమే వాడాలని ఇతర పరిశ్రమలకు వాడకూడదు అని తెలిపారు .ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు,సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,కానిస్టేబుల్స్ రాజేశం,వంశి,ప్రవీణ్ పాల్గొన్నారు.



## చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి : మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్




రామాయంపేట మేజర్ న్యూస్ : చిలిపిచేడి మండలం చండూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న పట్లూరి సిద్ధిరాములు టీఆర్టీఎఫ్ రాష్ట్రఉపాధ్యక్షులు గారి పదవి విరమణ కార్యక్రమం మెదక్ పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ మాట్లాడుతూ విద్యార్థులకు చేసిన సేవలు ఉపాధ్యాయులకు గుర్తింపుని తెస్తాయని, ఉపాధ్యాయునిగా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా విద్యార్థులకు ఎన్నో సేవలు అందించాడని, భవిష్యత్తులో కూడా వారి జీవితాన్ని దేశం గురించి, విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించాలి వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ సుదర్శన మూర్తి, డీఎస్ఓ రాజిరెడ్డి, టీఆర్టీఎఫ్ జిల్లాఅధ్యక్షులు ఎమ్ ప్రణీద్ కుమార్ టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి , టీఆర్టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి ఐలయ్య ,హవెలి ఘనపూర్ మండల విద్యాధికారి మధుమోహన్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు చల్లా లక్ష్మణ్, వెంకటరామిరెడ్డి, శ్రీనివాస్, తాళ్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ రాజేష్




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల ప్రజలకు పోలీస్ శాఖ వారి సూచనలను జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ రాబోయే రెండు మూడు రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో చెరువులు మరి కుంటల వద్దకు వెళ్లవద్దని, వరద ప్రవహించే రోడ్లను దాటవద్దని, ఎలక్ట్రిక్ స్తంభాలను తాకవద్దని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో మరియు పాడుబడిన ఇండ్లలో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నాము. ఏదైనా అత్యవసర సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ లేదా డయాల్ 100 కి సమాచారం అందించాలని కోరారు.

## బిఆర్ఎస్ హాయంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయి



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలో బిఆర్ఎస్ హాయంలో ఎన్నో అభివృద్ధి పనులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ అన్నారు. బుధవారం నాడు మండల కేంద్రమైన రాయికోడ్ లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ నాగ్వార్ చౌరస్తా నుంచి మాటూరు ఎక్స్ రోడ్ వరకు నాలుగు కోట్ల 50 లక్షల బీటీ రోడ్డు పనులు చేయడం జరిగిందన్నారు. నల్లంపల్లి చౌరస్తా నుండి పీంపడ్ పల్లి గ్రామం వరకు బీటి రోడ్డుకు రెండు కోట నలభై లక్షలు నిధులతో రోడ్డు పనులు చేయడం జరిగిందన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి మూడు కోట్ల 20 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు మహబత్పూర్ గ్రామం నుండి పాంపాడు వరకు ఒక కోటి 35 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మామిడిపల్లి చౌరస్తా నుండి మామిడిపల్లి గ్రామం వరకు 54 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు శంషోద్దిన్ పూర్ చౌరస్తా నుండి హుల్గేరా గ్రామం వరకు ఒక కోటి 25 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పీపడ్ పల్లి నుండి రామోజీ పల్లి వరకు ఒక కోటి 50 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జంమ్గి చౌరస్తా నుండి జంమ్గి గ్రామం వరకు ఒక కోటి 25 లక్షల వరకు నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు. రాయికోడ్ గ్రామం నుండి మాదాపూర్ వరకు 35 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు .నాగ్వార్ బ్రిడ్జికి మూడు కోట్ల 12 లక్షల నిధులతో బ్రిడ్జి పనులు చేశామన్నారు.సింగీతం నుంచి మొరద్గ వరకు ఐదు కోట్ల 11 లక్షలతో బీటీ రోడ్డు పనులు చేయడం జరిగిందన్నారు. రాయిపల్లి బ్రిడ్జికి ఒక కోటి యాభై లక్షల పైన నిధులతో పనులు చేయడం జరిగిందన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్లకు ఒక కోటి పైన నిధులతో పనులు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామానికి సిసి రోడ్లు కమ్యూనిటీ భవనాలు, గ్రామ క్రంచాయితీకి ట్రాక్టరు గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, మండలంలోని ఏడు సెక్టార్లకు రైతుబంధులకు గాను ఒక్కొక్క రైతు వేదిక 22 లక్షలతో నిధులతో రైతు వేదిక నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా నల్ల కలెక్షన్ ఇప్పించడం జరిగింది అన్నారు. ప్రతి గ్రామంలోని పాఠశాలకు మన ఊరు మనబడి కింద నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. హాస్టల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్రతి గ్రామానికి వైకుంఠధామం కింద పది లక్షల నిధులు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. డంప్యాడ్ డంప్ యార్డ్ కు రెండు లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు . సీఎం ప్రత్యేక నిధుల కింద ఎస్ డి ఎఫ్ ద్వారా ప్రతి గ్రామానికి 20 లక్షలు మంజూరు చేయడం జరిగింది. అన్నారు. గడచిన పది సంవత్సరాలలో బిఎస్ఎస్ సాయం లో మండలం అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు అనడం సరైనది కాదని ఆయన అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో అధికారంలో ఉన్నప్పుడు జరిగిన పనులకు మళ్లీ రినువలు చేసి ఇప్పటివరకు పనులు చేయకుండా చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. మంజూరైన రోడ్లకు ఇప్పటివరకు పనులు పూర్తి చేయక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. అభివృద్ధి అంటేనే కెసిఆర్ కేసీఆర్ అంటే అభివృద్ధిని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు విట్టల్, మాజీ కోఆప్షన్ నెంబర్ ఆభేద్ పటేల్,మాజీ వరం వైస్ చైర్మన్ తుకారం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, మాజీ,మాజీ ఎంపీటీసీ నిరంజన్, మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి ,గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్, నాయకులు రాములు, సంగమేశ్వర్, రాజు, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు తెచ్చింది

## - మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలి
## - ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాల సభలో
## వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి

**( మొదటి పేజి తరువాయి)** ప్రస్తుతం వడ్డీ లేని రుణాలను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దేనన్నారు. మహిళల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ వారికి అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వమే అండగా నిలుస్తుందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల మంది మహిళ




లు ఆర్ టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.6680 కోట్ల రూపాయల లబ్ధి పొందారని ఆయన అన్నారు. చౌటకూర్ మండలం కు జేఎన్టీయూ, కస్తూర్బా పాఠశాల, నూతన మండల ఆఫీస్, పోలీస్ స్టేషన్ తీసుకురావడం జరిగిందని అన్నింటికీ కొత్త



బిల్డింగులు త్వరలో కట్టిస్తానని అన్నారు పుల్కల్ మండల కేంద్రానికి చెందిన మ్యాతరి గంగమ్మ కరెంట్ షాక్ తో చనిపోవడంతో ఆమె కుటుంబ సభ్యులకు మంత్రి పది లక్షల చెక్కును అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, కార్పొరేషన్ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, త్రిష దామోదర్, డిఆర్డిఓ జ్యోతి, ఆర్డీవో పాండు, పుల్కల్ చౌటకూర్ మండలాల ఎంపీడీవోలు, తాసిల్దార్లు పుల్కల్ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి, నత్తి దశరథ్, రామచంద్ర రెడ్డి, బోయిని శ్రీనివాస్, గోవర్ధన్, అంజయ్య, దుర్గయ్య, ఆయా మండలాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో బుధవారం నారాయణఖేడ్ నియోజకవర్గానికి సంబంధించిన అన్ని మండలలు మరియు గ్రామాలకు సంబదించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు 203 కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు 217 చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడానికి 2 నుండి 3




సంవత్సరల వరకు సమయం పట్టేదని ఒక్కో చెక్కు అయితే అది కాంగ్రెస్




పార్టీ వాడు అని తెలిస్తే చాలు ఆ చెక్కును ఇవ్వకుండా చింపేసిన రోజులు కూడా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు మా ప్రజా ప్రభుత్వం కానీ నేను కానీ పార్టీలకు అతీతంగా ఒక ఆడబిడ్డను కష్టపెట్టాలని ఉద్దేశం దూర్బుద్ధితో లేకుండా ప్రతి ఒక్కరికి పార్టీతో సంబంధం లేకుండా చెక్కులను వచ్చిన వెంటనే వారికి అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి 10 లక్షల రూపాయల వరకు ఆసుపత్రి వైద్యానికి మా ప్రభుత్వం అందిస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట తదితర మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నతాధికారులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కౌడిపల్లి మండలంలో వ్యవసాయ మరియు రెవెన్యూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు

కౌడిపల్లి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాల మేరకు వ్యవసాయానికి వాడాల్సినటువంటి యూరియాను ఇతర పరిశ్రమ అవసరాలకు వాడుతున్నారన్న ఫిర్యాదు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రెవిన్యూ మరియు పోలీసు వ్యవసాయ శాఖ అధికారులకు తనిఖీలు నిర్వహించాల్సిందిగా ఆదేశించగా బుధవరం కౌడిపల్లి మండలోని నాగసాన్‌పల్లి లక్ష్మీ సాయి బ్రీడింగ్ ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను మండల వ్యవసాయ అధికారి స్వప్న, తాసిల్దార్ కృష్ణ, ఎస్సై రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సంఘటనలో ఎలాంటి వ్యవసాయ సంబంధ యూరియా వాడటం లేదని తనిఖీల్లో గుర్తించడం జరిగింది. కౌడిపల్లి మండల తునికి గ్రామంలో గల కోళ్ల పరిశ్రమను ప్రత్యేక తనిఖీ నిర్వహించడం జరిగింది. అలాగే కౌడిపల్లి గ్రామంలో గల ఎరువుల దుకాణం తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూరియా ఎంఆర్పి రేటు కి మాత్రమే అమ్మాలనీ చెప్పడం జరిగింది. వ్యవసాయ అవసరాల నిమిత్తం



మాత్రమే యూరియాను వాడుకోవాలని ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ గాని పరిశ్రమల అవసరాలకు వాడినట్టయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించడం జరిగింది.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు



పెద్ద శంకరంపేట వేజర్ న్యూస్: నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం పెద్ద శంకరంపేట రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్డీవో రమాదేవి, ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఙఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ అత్యంత నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియ చేపట్టిందని ప్రభుత్వం చేసిన ఘనతగా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని మెదక్ జిల్లాలో 9,960 కొత్త రేషన్ కార్డులు మంజూరి చేస్తున్నామని, సుమారుగా 34 వేల కుటుంబాలు రేషన్ కార్డులో పేర్లు నమోదు చేయడం జరిగిందని, 45 వేల కుటుంబాలకు మెదక్ జిల్లా వ్యాప్తంగా రేషన్ కార్డుల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. గతంలో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని రేషన్ కార్డు రాక ఇబ్బందులు పడ్డ వారిని కూడా గుర్తించి వారందరికీ అర్హత మేరకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డు ప్రక్రియ అనేది నిరంతరంగా కొనసాగుతుందని ఇంకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే వారికి కూడా అందిస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెద్ద శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ పరిశీలించి వైద్యశాల సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్

## త్రిపుర జిల్లా అధికారుల బృందం పర్యటన



కొండాపూర్ మేజర్ న్యూస్ : రాజేంద్ర నగర్ సంస్థలో శిక్షణకు విచ్చేసిన త్రిపుర జిల్లా పరిషత్ చైర్ పర్సన్ . మెంబర్స్ జిల్లా పరిషత్ సంగారెడ్డి . కొండాపూర్ మండలంలోని తొగర్ పల్లి అలియాబాద్ గ్రామంలో పల్లె ప్రకృతి వనము నర్సరీ సగ్రిగేషన్ షెడ్ లను వారి శిక్షణలో భాగంగా విసిట్ చేశారు. జిల్లా పరిషత్ లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యాలయ నిర్వహణ అధికారి శ్రీ కే.జానకి రెడ్డి మరియు డిప్యూటీ సీఈవో ఆర్. స్వప్న జిల్లా పరిషత్ బృందము వారికి ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి స్థానిక సంస్థల అనగా గ్రామపంచాయతీ మండల పరిషత్ అలాగే జిల్లా పరిషత్తు్ల తెలంగాణలో ప్రజలకు పంచాయితీరాజ్ చట్టం ద్వారా నిర్దేశించబడిన విధంగా ఏలా పనిచేస్తున్నాయో పి పి టి(పవర్ పాయింట్ ప్రజెంటేషన్) ద్వారా ఎంపీడీవో కొండాపూర్ ఎం సత్తయ్య వివరంగా తెలియపరిచారు.

సంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ సంగారెడ్డి జిల్లా పక్షాన వారికి స్వాగతం పలికి స్థానిక సంస్థల ద్వారా జాతీయ ఉపాధి హామీ పనులు మహిళలస్వయం సహాయక బృందాల ద్వారా మహిళలు అభివృద్ధిలో ఎలా భాగస్వాములు అవుతున్నారో తెలియపరిచారు.

# చేర్యాల పట్టణంలో ఆకస్మికంగా పర్యటించిన : జిల్లా కలెక్టర్ హైమావతి

**● ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి ● వైద్య సిబ్బంది పని తీరుపై మండిపడిన కలెక్టర్ నిర్వహణ సరిగా లేకపోతే చర్యలు తప్పవు ● వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి ● రోగుల బాగోగులు తెలుసుకున్న కలెక్టర్ ● వేడి చేసి చల్లార్చిన నీటినే తాగాలి**

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ :జిల్లా పరిధిలోని చేర్యాల పట్టణంలో బుధవారం రోజున జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా పర్యటించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను వైద్య సిబ్బంది ,వైద్యేతర సిబ్బంది హాట్ అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్. మెడిసిన్ స్టాక్ రిజిస్టర్, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్ నిర్వహణ సరిగా లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి రిజిస్టర్ల నిర్వహణ సరిగా లేకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

డెంగ్యూ కేసులు ఎన్ని వచ్చినయ్, ఆస్పత్రిలో మందుల అందుబాటు, సిబ్బంది హాజరు అన్ని సక్రమంగా జరిగి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వర్షాకాలం వ్యాధులు వ్యాపించకుండా చూడాలని అన్నారు. ప్రసవాల కోసం ఆసుపత్రికి వచ్చే వారిని ప్రైవేట్ ఆస్పత్రులకు పంపించరాదన్నారు. ఆస్పత్రిలో పరిశుద్ధ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి డాక్టర్ సరిగా చూస్తున్నారా లేదా అని తెలుసుకొని వర్షాకాలంలో త్రాగునీరు కలుషితమై వివిధ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు వేడి చేసి చలార్చిన నీటినే తాగాలని సూచించారు. వైద్యం కోసం వచ్చే రోగులకు వారికి ఏ వ్యాధి వచ్చింది. వ్యాధి రావడానికి కారణం ఏమిటో వివరించి వైద్యం చేయాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో వైద్యులు అన్ని వైద్య సేవలు అందుబాటులో



ఉన్నాయని ప్రజలు తప్పకుండా వైద్య సేవల కోసం ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు.అనంతరం నూతనంగా నిర్మించిన ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి భవనాన్ని పరిశీలించి ఆస్పత్రి నిర్మాణం పూర్తయినందున మెయిన్ రోడ్ నుండి ఆస్పత్రి వరకు అప్రోచ్ రోడ్డు, ఆస్పత్రి ఆవరణలో ఇంటర్నల్ రోడ్డు నిర్మాణం చేపట్టి ఇప్పటివరకు నిర్వహిస్తున్న ఆసుపత్రిలోని పరికరాలను కొత్త భవనంలోకి షిఫ్ట్ చేసి వైద్య సేవలు ఇక్కడ ప్రారంభించేల చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి డాక్టర్ ను మరియు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఇందిరమ్మ గృహాల లబ్ధిదారు భూమిగారి పద్మావతి ఇంటికి ముగ్గుపోస్తున్న కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై కొబ్బరికాయ కొట్టి ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాకు ఇబ్బంది లేకుండా అధికారులు చూసుకుంటారని త్వరగా బేస్మెంట్ వరకు పూర్తి చేసుకుంటే వారం రోజుల్లో లక్ష రూపాయలు అకౌంట్లో పడతాయని మిగతావి నిర్మాణాన్ని బట్టి జమ అవుతాయని త్వరతరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేయాలని లబ్ధిదారుకు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులు లేకపోవడంతో విద్యార్థులు లేకపోవడానికి కారణం తెలుసుకున్నారు.

విద్యార్థి సంఘాల బంధు పిలుపుతో పాఠశాలకు హాజరైన విద్యార్థులను ఉదయం ఇంటికి పంపించామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.








ఆగ్రో రైతు సేవ కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. గోడౌన్ లో ఎరువుల లభ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్టాకు వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాధిక మరియు ఏవో యోగేశ్వర్ ను ఆదేశించారు.వానకాలం పంటలకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని ప్రస్తుతం ఈ షాపులో 640 బ్యాగులు మరి చేర్యాల మండలంలో 208 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని రైతులు ఉపయోగించుకోవాలని అన్నారు. స్టాక్ అయిపోయిన కొద్దీ అవసరమైన స్టాక్ ను తెప్పించడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా ఎక్కడ స్టాక్ అయిపోకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల డిస్పోజల్ పరిశీలించారు. భూభారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అన్ని దరఖాస్తులకు నోటీసులు జారీ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, భూభారతి దరఖాస్తుల పరిష్కారం పై వారానికి ఒక మండలం చొప్పున కలెక్టరేట్లో సమీక్షిస్తానని పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని తాసిల్దార్ దిలీప్ నాయక్ ను ఆదేశించారు.

# కళ్యాణ లక్ష్మి మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నిజాంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ కళ్యాణ లక్ష్మి మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న వారిలో చాకలి సత్యవ్వ పుట్టి మంజుల బేకరీ చంద్రవ్వ కాంట్రపల్లి ఏసమ్మ కాల్వ లక్ష్మి శ్రీరామ్ చిన్న లక్ష్మి కల్యాణ లక్ష్మి చెక్కులు అదేవిధంగా శ్రీరామ్ కుంచారపు నరేందర్ సేటు బేగరి పద్మ సంగేపు విజయలక్ష్మి ఎర్రోళ్ల ప్రేమ గంజాయి దుర్గవ్వ కన్యబోయిన అంబావ మూడు లలిత కు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాకుండా హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ వినియోగించుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపిటిసి లింగారెడ్డి సీనియర్ నాయకులు రాధా కిషన్ సంగేపు దుర్గారెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ మాజీ ఎంపిటిసి కృష్ణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ పనులను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ కిషన్ పలు వార్డులలో పర్యటన




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో మున్సిపల్ కమిషనర్ కిషన్ బుధవారం పర్యటించారు.ఈ సందర్భంగా శానిటేషన్ పనులను పరిశీలించారు. అనంతరం శిధిలావస్థకు చేరిన భవనాలను తనిఖీ చేశారు. పూర్తిగా శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి అందులో నివసించే వారిని కాలి చేయించాలని అధికారులను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలను చేపట్టాలన్నారు. వార్డులలో ఎక్కడ కూడా పారిశుద్ధ్య నిర్వహణ లోపం లేకుండా చూడాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో శనిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, వార్డు ప్రజలు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, పాల్గొన్నారు.

# ఎండు గంజాయి పట్టివేత


## స్కూటీ తో పాటు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం



మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ : జహీరాబాద్ వైపు నుంచి అక్రమంగా హైదరాబాద్ కు తరలిస్తున్న ఎండు గంజాయిని బుధవారం నాడు క%శీ%కోల్ టోల్ ప్లాజా వద్ద మునిపల్లి పోలీసులు పట్టుకున్నారు . ఇందుకు సంబంధించి మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం బీదర్ లోని ఇరానీ గల్లి నుంచి హైదరాబాద్ అక్రమంగా తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్ తన సిబ్బందితో మనిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద వాహనాల తనఖీ చేపట్టారు. ఈ క్రమంలో స్కూటీపై అనుమానం వచ్చి ఆపి తనిఖీ చేయగా అందులో 500 గ్రాముల గంజాయి ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల కు చెందిన మోజాల ఈశ్వర్, సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం కవేలి గ్రామానికి చెందిన బోయిన నిఖిల్ లు బీదర్ లోని ఇరానీ గల్లీలో ఓ వ్యక్తి వద్ద తక్కువ ధరకు ఎండు గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్ లో ఎక్కువ ధరకు విక్రహిస్తున్నట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. పట్టుబడిన ఎండు గంజాయితో పాటు గంజాయిని సరఫరా చేసిన స్కూటీ , రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు.

# ఈనెల 27న జీపీవో, లైసెన్సుడు సర్వేయర్ పరీక్షలు

**: సంగారెడ్డిలో తారా కళాశాలలో నిర్వహణ - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**




సంగారెడ్డిమేజర్ న్యూస్ : ఈనెల 27వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని తారా డిగ్రీ కళాశాలలో గ్రామ పాలన అధికారి (జీపీవో), లైసెన్సుడు సర్వేయర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రావీణ్య తెలిపారు.

జీపీవో పరీక్ష ఉదయం పూట జరుగనుండగా, లైసెన్సుడు సర్వేయర్ పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

పరీక్షల సందర్భంగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, సంబంధిత అధికారులకు ఆమె ఆదేశాలు జారీచేశారు.

# పట్టణంలో బిఆర్ఎస్వీ- బనకచర్ల జంగ్ సైరెన్ కార్యక్రమం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి, కృష్ణ నదు ల అనుసంధానం తో బనకచర్ల లో నిభందనలకు విరుద్ధంగా చేపట్టిన ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న జంగ్ సైరెన్ కార్యక్రమాన్ని బుధవారం నాడు సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు సంగారెడ్డి నియోజకవర్గ యంఎల్ఎ చింతా ప్రభాకర్ ఆదేశాలతో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు పెద్దగొల్ల శ్రీహరి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా జరుగుతున్న నష్టాన్ని కరపత్రాలను పంపిణీ చేసి వివరంగా వివరించడం జరిగినది. కేంద్ర జలసంఘం ఆమోదం, సిడబ్ల్యుసి ఆమేదం, అపెక్స్ కమిటీ ల అమోదం లేకుండా వరద జలాలలో మన తెలంగాణకు రావలసిన వాట తేల్చకుండా ప్రాజెక్టు నిర్మాణం అక్రమం అని తెలపడం జరిగినది. దీనికి సంభందించి మాజీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఇచ్చిన ప్రెస్ మీట్ ను చూడాలని తెలిపినారు. అదేవిధంగా కళాశాల నూతన కమిటీ




ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మన్సూర్, జిల్లా కో ఆర్డినేటర్ రాజేందర్, పట్టణ మండలాల అధ్యక్ష కార్యదర్శులు రోషన్, పాండు నాయక్, అక్షయ్, నాసర్, నాయకులు అఖిల్, నవీన్, కార్తీక్, శశి, శివ, రాకేష్, తరుణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

మద్దూరు/మేజర్ న్యూస్ : ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిటిఎఫ్, యు టి ఎఫ్, టి పి టి ఎఫ్, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం మద్దూర్ తహసిల్దార్ కార్యాలయంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐ రమేష్ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని క్యాలెండర్ల బదిలీలు పదోన్నతులు షెడ్యూల్ తక్షణమే విడుదల చేయాలని జిహెచ్ఎం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని అన్నారు. జీవో నెంబర్ 25న సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా చూడాలన్నారు. అన్ని రకాల పెండింగ్ బిళ్ళలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్ అయిన ఉపాధ్యాయుల పెన్షన్ బెనిఫిట్స్ అన్నింటిని విడుదల చేయాలని ఏకీకృత సర్వీస్ నిబంధన రూపొందించి డిఈఓ డిప్యూటీ డిఇఓ ఎంఈఓ డైట్ బి.ఎడ్ కళాశాల అధ్యాపకుల ఖాళీలను శాశ్వతంగా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జీవో 310 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. నేను ఏడల ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో



దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు బాకీ చంద్రబాను, రాజమల్లు, చంద్రారెడ్డి, మల్లేశం, నరసింహులు, రఫత్, రవి, విష్ణు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1987-88 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం అమౌంట్ గా 25 వేల రూపాయల ఆర్థిక సాయంని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతుగా 25వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉ



పాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మరియు రెవెన్యూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు

రామాయంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గౌరవ జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక ఆదేశాల మేరకు బుధవారం రామయంపేట పరిధిలోగల కోళ్ల దాన పరిశ్రమను ప్రత్యేక తనికి నిర్వహించడం జరిగింది ముఖ్యంగా ప్రభుత్వంకు వ్యవసాయానికి వాడాల్సినటువంటి యూరియాను ఇతర పరిశ్రమ అవసరాలకు వాడుతున్నారన్న ఫిర్యాదు నేపథ్యంలో గౌరవ జిల్లా కలెక్టర్ రెవిన్యూ మరియు పోలీసు వ్యవసాయ శాఖ అధికారులకు తనిఖీలు నిర్వహించాల్సిందిగా ఆదేశించిన నేపథ్యంలో బుధవారం రామయంపేట పరిధిలోగల కోళ్ల దాన పరిశ్రమను సందర్శించడం జరిగింది ఈ సంఘటన లో ఎలాంటి వ్యవసాయ సంబంధ





యూరియా వాడటం లేదని తనిఖీల్లో గుర్తించడం జరిగింది అదేవిధంగా దానా తయారీలో మరియు వాడుతున్న పదార్థాల వివరాలన్నిటిని సంచులపై ముద్రించాలని ఈ దానాలో వాడే పదార్థాలను తప్పనిసరిగా సమాచార పత్రాన్ని వాడుతున్నటువంటి కస్టమర్లకు అందించాలని ఈ సందర్భంగా ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీ రజిని కుమారి మరియు ఎస్ఐ బాలరాజు ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులురాజ్ నారాయణ పాల్గొన్నారు ఈ సందర్భంగావారు మాట్లాడుతూ వ్యవసాయ అవసరాల నిమిత్తం మాత్రమే యూరియాను వాడుకోవాలని ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ గాని పరిశ్రమల అవసరాలకు వాడినట్టయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# వ్యవసాయ మరియు రెవెన్యూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు





కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గౌరవ జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాల మేరకు బుధవారం కూల్చారం పరిధిలోగల కోళ్ల దాన పరిశ్రమను ప్రత్యేక తనికి నిర్వహించడం జరిగింది ముఖ్యంగా ప్రభుత్వంకు వ్యవసాయానికి వాడాల్సినటువంటి యూరియాను ఇతర పరిశ్రమ అవసరాలకు వాడుతున్నారన్న ఫిర్యాదు నేపథ్యంలో గౌరవ జిల్లా కలెక్టర్ రెవిన్యూ మరియు పోలీసు వ్యవసాయ శాఖ అధికారులకు తనిఖీలు నిర్వహించాల్సిందిగా ఆదేశించిన నేపథ్యంలో ఈరోజు కూల్చారం మండలోని పోతాంశెట్టిపల్లి శ్రీ లక్ష్మి పౌల్ట్రీ ఫార్మ్ పరిధిలోగల కోళ్ల దాన పరిశ్రమను సందర్శించడం జరిగింది ఈ సంఘటన లో ఎలాంటి వ్యవసాయ సంబంధ యూరియా వాడటం లేదని తనిఖీల్లో గుర్తించడం జరిగింది అదేవిధంగా దానా తయారీలో మరియు వాడుతున్న పదార్థాల వివరాలన్నిటిని సంచులపై ముద్రించాలని ఈ దానాలో వాడే పదార్థాలను తప్పనిసరిగా సమాచార పత్రాన్ని వాడుతున్నటువంటి కస్టమర్లకు అందించాలని ఈ సందర్భంగా ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్ చారి, ఎంఈఓ శ్వేత కుమారి గారు మరియు ఎస్సై మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ అవసరాల నిమిత్తం మాత్రమే యూరియాను వాడుకోవాలని ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ గాని పరిశ్రమల అవసరాలకు వాడినట్టయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించడం జరిగింది అలాగే ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది.

# బస్టాండ్ వద్ద మహాలక్ష్మి సంబరాలు

### - ౨౦౦ కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం

### : టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మలారెడ్డి




సంగారెడ్డిమేజర్ న్యూస్ : జిల్లాలోని కొత్త బస్టాండ్ వద్ద బుధవారం రోజున ఆర్టీసీ మహాలక్ష్మి పథక సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక వృద్ధి సంస్థ చైర్‌పర్సన్ నిర్మలారెడ్డి మాట్లాడుతూ, ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ప్రయాణించారని తెలిపారు. మహిళల ప్రయాణ భద్రత, ఆర్థిక భారం తగ్గించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని ఆమె పేర్కొన్నారు. ఆర్టీసీ పరిరక్షణకు ప్రభుత్వం విస్తృతంగా చర్యలు చేపడుతోందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విజయభాస్కర్, డిపో మేనేజర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మరియు రెవెన్యూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు

రామాయంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాల మేరకు నిజాంపేట మండలం నార్లపూర్ శివారు లోని కోళ్ల దాన పరిశ్రమను ప్రత్యేక తనికి నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ప్రభుత్వంకు వ్యవసాయానికి వాడాల్సినటువంటి యూరియాను ఇతర పరిశ్రమ అవసరాలకు వాడుతున్నారన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్,రెవిన్యూ, పోలీసు వ్యవసాయ శాఖ అధికారులకు తనిఖీలు నిర్వహించాల్సిందిగా ఆదేశించిన నేపథ్యంలో బుధవారం కోళ్ల దాన పరిశ్రమను సందర్శించడం జరిగింది.ఈ సంఘటన లో ఎలాంటి వ్యవసాయ సంబంధ యూరియా వాడటం లేదని తనిఖీల్లో గుర్తించారు.అదేవిధంగా దానా తయారీలో మరియు వాడుతున్న పదార్థాల వివరాలన్నిటిని సంచులపై ముద్రించాలని ఈ దానాలో వాడే పదార్థాలను తప్పనిసరిగా సమాచార పత్రాన్ని వాడుతున్నటువంటి కస్టమర్లకు అందించాలని ఈ సందర్భంగా ఆదేశించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో సోమలింగారెడ్డి, ఎస్ఐ రాజేష్ రెవెన్యూ అధికారి రాజలింగం,పాల్గొన్నారు.

# యూరియాను బ్లాక్ మార్కెట్ లో విక్రయిస్తే చర్యలు

## -వ్యవసాయ శాఖ మండలాధికారి నరేష్, రూరల్ ఎస్సై రాజేష్

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: యూరియాను బ్లాక్ మార్కెట్ చేసినా.. అక్రమంగా పౌల్ట్రీ ఫార్ములాలో నిల్వ ఉంచినా కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ మండలాధికారి నరేష్, రూరల్ ఎస్సై రాజేష్ లు హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని పుల్లూరు గ్రామ శివార్లో ఉన్న శ్రీ వెన్ ఫార్మర్స్ లో వారు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే విధంగా ఎవరైనా ప్రవర్తించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా కొంతమంది వ్యక్తులు పౌల్ట్రీ ఫార్ములాల్లో అక్రమంగా యూరియా దాచిపెట్టి రైతులకు మరియు ప్రభుత్వాన్నీ ఇబ్బందికి గురి చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని నమ్మదగిన



సమాచారంపై తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు కనిపించరు... కార్యాలయాల జాడ ఎక్కడ..?

## – సంగారెడ్డిలో ప్రజలకు తీవ్ర అసౌకర్యం – మారుమూల గ్రామాల నుండి వచ్చి నిరాశగా తిరిగిపోతున్న ప్రజలు

సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి, జిల్లా కేంద్రం. పేరున్నదే తప్ప ప్రజలకు పని చేయించుకునే పరిస్థితి లేదు. మారుమూల గ్రామాల నుండి పలు ప్రభుత్వ సేవల కోసం జిల్లాకు వచ్చిన ప్రజలు అధికారుల నిర్లక్ష్యం, కార్యాలయాల స్థానం తెలియకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం బస్సెక్కి వచ్చాక, రోజు మొత్తం ఎదురుచూసినా – "ఆఫీసర్ లేరు", "ఇక్కడ కాదు, అక్కడ ఉంది" అనే సమాధానాలే మిగులుతున్నాయి.

**మారుమూల గ్రామాల నుండి వ్యర్థ ప్రయాణాలు**

వేళా వాడలేని బస్సుల మీద ఆశపడి, తెల్లవారుజామునే పయనమవుతున్న ప్రజలు, సాయంత్రం ఒళ్లు లొప్పి తిరిగి ఇంటికెళ్లాల్సిన దుస్థితిలో పడుతున్నారు. ఎప్పుడొస్తారో తెలియని అధికారుల కోసం గంటల తరబడి ఎదురుచూసే పరిస్థితి, వారి ఆరోగ్యానికీ, జీవన విధానానికీ భారం అవుతోంది.

**"ఆఫీసులు ఎక్కడ ఉన్నాయి?" అన్నదే పెద్ద ప్రశ్న**

ఫుడ్ ఇన్స్పెక్టర్, ఎండోమెంట్, తూనికల కొలత శాఖ, మైనింగ్ ఆఫీస్, కాలుష్య నియంత్రణ మండలి, ఇన్‌కమ్ టాక్స్ కార్యాలయాలు ఇవన్నీ సంగారెడ్డిలో ఎక్కడ ఉన్నాయి అన్నదానిపై స్పష్టత లేదు.

"కలెక్టర్ ఆఫీసులో ఉంటాయేమో అనుకుని వెళ్లాం... వాళ్లు ఇంకో దిక్కు పంపారు... చివరికి ఏం చెయ్యాలో అర్థం కాలేదు..." అంటున్నారు వేటపల్లి నుండి వచ్చిన నాగేశ్వర్ రావు అనే రైతు.

**స్థానికంగా ఉండని అధికారులు – సమయపాలన సున్నా**

బహుళమైన శాఖల్లో పనిచేసే అధికారులు స్థానికంగా నివాసం లేకుండా హైదరాబాద్ వంటి ప్రదేశాల నుండి రాకపోకలు చేస్తుండటమే ఈ సమస్యకు ప్రధాన కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు.

"సరైన సమయానికి రావడం లేదు... వాళ్లకు డ్యూటీ అనిపించట్లేదు... మాకెంత అవసరం ఉంటే ఇల్లు వదిలి వస్తామో, వాళ్లు అంత అవసరంగా పరిగణించట్లేదు" అంటూ మండిపడుతున్నారు జహీరాబాద్ ప్రాంతానికి చెందిన ఓ వృద్ధ దంపతులు.



**సూచిక బోర్డులు లేవు – ప్రజలు తికమక**

జిల్లా కేంద్రంలో కనీసం ప్రభుత్వ కార్యాలయాలు ఏవీ, ఎక్కడ ఉన్నాయన్న సూచిక బోర్డులు కూడా లేవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పాత కోర్టు, ప్రభుత్వ ఆసుపత్రి, ఎక్సైజ్ కార్యాలయం మాత్రమే ప్రజలకు సులభంగా గుర్తుపడుతున్నాయే తప్ప, మిగతా శాఖలు కనబడటంలేదు.

**ప్రజల డిమాండ్లు – ప్రభుత్వానికి ఓ గట్టి సందేశం**

జిల్లా కేంద్రంలోని అన్ని కార్యాలయాలకు స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. అధికారులను స్థానికంగా నివాసం ఉండేలా చర్యలు తీసుకోవాలి

కార్యాలయాలలో అధికారుల సమయపాలనను పర్యవేక్షించాలి

ప్రజల ప్రయాణ వ్యయాన్ని, సమయాన్ని వృథా చేయకుండా చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ కు ఫిర్యాదు తప్పదన్న ప్రజలు**

"ఇలా కొనసాగితే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయకుండా మాకు మార్గం లేదు," అంటున్నారు నారాయణఖేడ్ మండలానికి చెందిన విద్యార్థి రమేష్.

ప్రభుత్వ సేవలను అందించాల్సిన యంత్రాంగం ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి నష్టం చేస్తుందని, దీనిపై ప్రభుత్వం చొరవగా స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**ప్రజలు ప్రభుత్వంపై నమ్మకాన్ని కోల్పోకముందే అధికారులు స్పందించాలి!**

# ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ ల సమస్యల పరిష్కారం కొరకు విధుల బహిష్కరణ

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్రంలోని 32జిల్లాలో విధులను నిర్వహిస్తున్న 1579 మంది ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ లు నిలుపుదల వేతనాలు,తమ తమ సమస్యల పరిష్కారం కొరకు ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం పిలుపు మేరకు గురువారం హైదరాబాద్ లోని కమిషనర్ కార్యాలయానికి వెళ్తున్న క్రమంలో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో విధులను నిర్వహిస్తున్న పలువురు కంప్యూటర్ ఆపరేటర్లు ఎంపీడీఓ ఎం ఎం షరీఫ్ కు వినతిపత్రాన్ని అందించి మీ ద్వారా మేము పడుతున్న ఇబ్బందులు,మా సమస్యలు వేతనాల విడుదల గురించి పై అధికారులకు,ప్రభుత్వానికి విన్నవించాలని కోరుతూ బుధవారం నుండి శాంతియుతంగా విధులను బహిష్కరిస్తున్నామని వారు తెలిపారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం



బిజెపి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల సంబంధించిన కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సీనియర్ నాయకులు సిద్ధ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని కోరారు. అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో సీఎంఆర్ఎఫ్ సంబంధించిన చెక్కులను సంఘపు నారాయణ,మంగలి ప్రశాంత్, కు పంపిణీ చేయడం జరిగింది. సీఎంఆర్ఎఫ్ సహకరించిన ఎంపీ రఘునందన్ రావు, కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రెటరీ నరేష్, ఉపాధ్యక్షులు సిద్ధరామిరెడ్డి, స్వామి గౌడ్,సీనియర్ నాయకులు శ్రీనివాస్,సంతోష్ గౌడ్,బూతు అధ్యక్షులు పోచయ్య,రమేష్ కుమార్, మహేష్,రవి లక్ష్మణ్,నవీన్, ప్రవీణ్,ప్రణయ్,బాబు, తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో విద్యార్థులకు భోజనం ప్లేట్స్ అందుచేత

## - మండల విద్యాధికారి, ఎన్. శంకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని ప్రాథమిక పాఠశాలలు నాగ్సాన్ పల్లి, పెద్దాపూర్ పాఠశాలను బుధవారం నాడు ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలో గల విద్యార్థులందరికీ భోజనం చేయుట గురించి సి.కుమార్ గౌడ్ (భవానీ నర్సరీ), బి.శ్రీనివాస్ మరియు ఇ.నరేష్ లు ప్లేట్స్ ను అందించడం జరిగిందని, ఈ సహకారం అందించిన దాతలకు పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని మండల విద్యాధికారి అన్నారు. నాగ్సాన్ పల్లి మరియు పెద్దాపూర్ పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా కొన్ని మొక్కలను నాటడం జరిగిందని, వీటిని సంరక్షించే బాధ్యత ప్రతి విద్యార్థికి చూసుకోవాలని మండల విద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్.ఎం వినయకుమార్, పాఠశాలల హెచ్.ఎం లు క్రిష్ణయ్య, గోపినాయక్, రాంరెడ్డి, సిఆర్పి రాజేశ్వర్ మరియు టీచర్స్ పాల్గొన్నారు.

# బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ పరిది లోని ఎంఆర్ఎఫ్ మెదక్ ప్లాంట్ లో బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుధవారం నాడు యూనియన్ అడ్వైసర్ రాజ్ రెడ్డి జండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో బిఎంఎస్ కార్మికులకు ఎన్నో విధాలుగా సేవలు అందించడం జరిగిందన్నారు. కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ను బిఎంఎస్ పార్టీ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రవణ్ యూనియన్ నాయకులు హన్మంత్, సురేష్, జగన్ రెడ్డి, అంజి రెడ్డి, యాదగిరి గౌడ్, శ్రీకాంత్ గౌడ్, లక్ష్మన్, అక్బర్, కార్మికులు పాల్గొన్నారు.

# మండలానికో మహిళా సమైఖ్య భవనాలు నిర్మిస్తాం

# కాంగ్రెస్ హయాంలోనే మహిళలకు పెద్దపీట

## : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర




అందోల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో మండలానికో మహిళా సమైక్య భవనాలు నిర్మిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర రాజనర్సింహ ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలోని సుల్తాప్‌పూర్ వద్ద బుధవారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలకు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ కాంగ్రేస్ ప్రభుత్వ హాయాంలోనే మహిళా సంఘాలు ఏర్పడ్డాయని, రాష్ట్రంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళలకు ఉపయోగపడే భీమా, పావలా వడ్డీ, స్త్రీ నిధి, అభయ హస్తం వంటి పథకాలను ప్రవేపెట్టి అమలు పరచారన్నారు. గత ప్రభుత్వ హయాంలో సంఘాలకు వడ్డీ పైసలు రాక ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడ్డారని ఆయన గుర్తు చేసారు. 2023 డిసెంబర్‌లో రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడమే కాకుండా మొట్టమొదటగా రాష్ట్రంలో ఎక్కడికి



ప్రయాణించినా ఉచితంగా ప్రయాణించేలా మహలక్ష్మి పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం ఈ పథకానికి రూ.6680 కోట్లు ఆర్టీసీ చెల్లించిందన్నారు. ఇందిరా మహిళా శక్తి ,స్వయం సహాయక సంఘాల మహిళలు తమ కలలను సాకారం చేసుకోవాలన్నారు. ప్రతి మండలంలో సమైఖ్య భవనాలు అందోలు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ప్రభుత్వ స్థలంలో మహిళా సమైఖ్య భవనాలను నిర్మించి అందులో



అవసరమైన ఫర్నీచర్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి హమీ ఇచ్చారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలన్నారు. అందుకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందన్నారు. మహిళా శక్తిని గుర్తించడమే లక్ష్యంగా ఈ విజయోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. 33 జిల్లాల్లో మొట్టమొదటి పెట్రోల్ బంక్ సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం గా రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్‌డీఏ పీడీ జ్యోతి, డీపీఎం డాక్టర్ మల్లేశంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు

## - రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి






నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంలో భాగంగా మహిళాలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన సందర్భంగా ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు మరియు నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న లక్ష్యంతో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో బుధవారం పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు మొదటి ఏడాదిలో 21000 కోట్ల వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని పాఠశాలలు క్యాంటీన్లు స్కూల్ యూనిఫాంలో తయారీ వంటి ప్రభుత్వ పనులు మహిళలకు అప్పగిస్తూ వారికి ఉపాధి కల్పిస్తున్నామని వారు అన్నారు మహిళా సంఘాల అభివృద్ధి ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని ఈ రుణాలు వారి కుటుంబాలలో కొత్త జీవనోపాధికి మార్గం వేస్తాయి, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు వారి జీవితాలలో భారీ మార్పులు తీసుకువస్తాయని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ఇదే మా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే అన్నారు గడిచిన బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి కూడా ఒక్క రేషన్ కార్డును ఇచ్చిన పాపాన పోలేదని పెళ్లయిన 10 సంవత్సరాలు గడిచిన పిల్లలు పుట్టి పెద్దగైన కూడా వారికి రేషన్ కార్డు గత ప్రభుత్వం ఇవ్వలేదని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తాం అన్న మాట ప్రకారము ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ఉద్దేశంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తున్నామని వారికి త్వరలోనే రేషన్ బియ్యాన్ని కూడా అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారూ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం అని పట్టణం లో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడోద్దనే ఉద్దేశంతో బాగంగా పట్టణం చుట్టూ లింకు రోడ్డులను కలిపే రింగు రోడ్డు ను ప్రారంభిస్తున్నాం అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట నారాయ-ణఖేడ్ ఆర్డీవో అశోక్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షట్కర్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ న్యాయవాది సంగన్నా మాజీ ఎంపిటిసి పండరీరెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధారెడ్డి నాయకులు రమేష్ చౌహన్ కిషన్ నాయక్ తదితర ఉన్నతాధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు విస్తరణ పనులు నాసిరకమే..!

**- బసవేశ్వర విగ్రహం రూట్‌లో నాణ్యత లేని పనులు**

**- అధికారుల పర్యవేక్షణ లేకపోవడంపై ప్రజల ఆందోళన**

**- డబ్బాలు తొలగించడంలో మున్సిపాలిటీ అధికారులు విఫలం.**

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డిలో ప్రభుత్వ అతిథిగృహం నుంచి బసవేశ్వర విగ్రహం వరకు రూ.12 కోట్ల వ్యయంతో చేపట్టిన బైపాస్ రోడ్డుపై విస్తరణ పనులు నాసిరకంగా సాగుతున్నాయి. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ ( హెచ్ఎండిఏ ) ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ ప్రజల్లో భరోసా ఇవ్వడం కన్నా, భయాన్ని కలిగిస్తోంది. నాణ్యతను పక్కన పెట్టిన కాంట్రాక్టర్ల పనితీరు, వారిని కంట్రోల్ చేయని అధికారుల నిర్లక్ష్యంఈ రెండూ కలిసి ప్రజల నడకే అడ్డుపడుతున్నాయి.

**❖ రోడ్డుపై ఇంకా డబ్బాలు... ఎవరి జవాబుదారి?**

రోడ్డుపై డ్రైవింగ్ చేస్తే తట్టుకోలేరు – గుబురుగా పేరుకుపోయిన మట్టిని తొలగించకుండానే పనులు ముందుకు సాగుతుండటంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడితే ఈ మట్టి మొత్తం రోడ్డు మీదకు వచ్చి ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. వెంటనే రోడ్డు పక్కన ఉన్న డబ్బాలను తొలగించాలని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**❖ నాణ్యత లేని నిర్మాణం – 80 ఫీట్ల వెడల్పు ఎక్కడ?**

ప్రకటనలలో చెప్పిన 80 ఫీట్ల నాణ్యతతో కూడిన రోడ్డు విస్తరణ అనేది కేవలం మాటలకే పరిమితమవుతోంది. ఇక్కడ అక్కడ లాకలాకలుగా వేసిన తార పొరలు, అంతర్జాలంలో వదిలిన గుంటలు స్థానికులను తీవ్రంగా నిరాశపరుస్తున్నాయి. “చిన్న వాన పడితేనే మళ్లీ మునుగుతుంది, కొత్తగా చేస్తే ఇదా?” అంటూ స్థానిక వ్యాపారులు మండిపడుతున్నారు.

**❖ విద్యుత్ స్తంభాలు, చెట్లు మధ్యలోనే – ప్రమాదాల జోలికి ప్రయాణికులు**

రోడ్డు మధ్యలోనే విద్యుత్ స్తంభాలు, పాత చెట్లు ఉన్నప్పటికీ, వాటిని తొలగించకుండానే పనులు కొనసాగించడమే గాక, వాహనదారుల ప్రాణాలు ప్రమాదంలో పడేలా చేస్తోంది. చిన్నపాటి తప్పిదం జరిగినా, భారీ ప్రమాదాలు సంభవించే పరిస్థితి ఏర్పడింది.

**❖ పనులపై పర్యవేక్షణ అసలు ఉందా?**

ప్రాజెక్ట్ పై నిఘా పెట్టాల్సిన అధికారులు మైదానంలో కనిపించడంలేదు. పనులు ఎలా జరుగుతున్నాయో ఎవ్వరూ పట్టించుకోట్లేదు. “నాణ్యతతో పనులు చేయిస్తున్నాం” అని ఏఈ వెంకన్న చెబుతున్నప్పటికీ, భూభాగంలో నడిచి చూస్తే వాస్తవం పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది.

**❖ ప్రజల ఆవేదన – నిర్లక్ష్యానికి చెక్ పెట్టాలి**

విస్తరణ పనులను క్రమబద్ధంగా, నాణ్యత ప్రమాణాలతో చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు రహదారి నిర్మాణాన్ని ఒకవైపు పూర్తిగా చేసి తరువాత మరోవైపు చేపట్టాల్సిందిగా సూచిస్తున్నారు. “రెండు వైపులా ఒకేసారి తవ్వితే మేమెక్కడ నడవాలి?” అని వాహనదారులు నిలదీస్తున్నారు.

# 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకపోతే

## తగిన బుద్ధి చెప్తాం: జాజుల శ్రీనివాస్ గౌడ్



సంగారెడ్డి మేజర్ న్యూస్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయకపోతే అన్ని పార్టీలకు తగిన బుద్ధి చెప్పడం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. బుధవారం సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, “ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీలకు రాజ్యాంగ పరంగా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలి” అని డిమాండ్ చేశారు. బీసీ హక్కుల పరిరక్షణకు అన్ని స్థాయిలలో ఉద్యమం ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు యాదగిరి, తాటిపల్లి పాండు కురుమ సంఘం అధ్యక్షుడు మల్లయ్య. ఉపాధ్యక్షుడు రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.